## గోల్డ్ మెడల్ సాధించిన జెస్సీ

బ్రహ్మంగారిమఠం జనవరి 19 ప్రభాతవార్త :



బ్రహ్మంగారి మఠానికి చెందిన చిత్రాల జెస్సి అంతర్జాతీయ పోటీల్లో జంప్ ఛాంపియన్ షిప్ లో బంగారు పతన సాధించింది. మండల కేంద్రంలోని బాలికల హై స్కూల్ నందు 9వ తరగతి విద్యార్థిని జెస్సి నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి జంప్ రోపు పోటీల్లో బ్రాంచ్ మోడల్ మహారాష్ట్ర నాంటేడ్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి నేపాల్ జంప్రోప్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలకు ఎంపికైంది జనవరి 5 నుండి 9 వరకు నేపాల్ దేశంలో జరిగిన జంపు రోప్ పోటీల్లో దేశాలతో పోటీపడి అండర్ 14 బాలికల స్లైకింగ్ విభాగంలో ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించింది. తండ్రి డ్రైవర్ చిన్న సుబ్బరాయుడు, బంధువుల, బ్రహ్మంగారిమఠం ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు హెడ్మాస్టర్ నిర్మలాదేవి ఉపాధ్యాయుడు ఎల్ కొండారెడ్డి, ఎస్ఏపి ఈ పుష్పలత ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు ఇంకా ఉన్నత శిఖరాలు ఎదగాలని కోరారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

సోమవారం 20 జనవరి 2025


## ఆశా జనకంగా పసుపు పంట

దువ్వూరు, జనవరి 19, ప్రభాతవార్త:



మండల పరిధిలో రైతులు సాగు చేసిన పసుపు పంట ఆశాజనకంగా ఉంది. ప్రస్తుతం దువ్వూరు మండలంలోని దువ్వూరు, కృష్ణంపల్లె, ఇడమడక, బయనపల్లె, చిన్న సింగపల్లె గ్రామాల్లో సుమారు 800ఎకరాల్లో పసుపు పంట సాగు చేశారు. పసుపు పంట సాగు చేయాలంటే సుమారు 8నెలలు ఈ పంటను పోషించాల్సి ఉంటుంది. ఎకరాకు సుమారు లక్ష 20వేల రూపాయలు ఖర్చు అవుతుంది. ప్రస్తుతం అంతగా తెగుళ్ల బెడద లేకపోయినా అక్కడక్కడ దుంపకుళ్ల తెగులు సోకే అవకాశం ఉందని రైతులు భావిస్తున్నారు. ఈ పసుపు పంటను ఫిబ్రవరి చివరిలో దిగుబడి తీస్తారు. ప్రస్తుతం ధర కూడ 10వేల నుండి 12వేల వరకు ఉంది. పసుపు పంట ఆశాజనకంగా ఉండటంతో కొద్దిమేర లాభాలు వస్తాయని రైతులు ఆశిస్తున్నారు.

# ప్రభుత్వం రోడ్ల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత

80 లక్షలతో మంజూరైన బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ... రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి





రాయచోటి, జనవరి 19 ప్రభాతవార్త

ప్రభుత్వం రోడ్ల నిర్మాణాలకు అధిక నిధులు ఖర్చు చేస్తూ రోడ్లు అభివృద్ధి చేయడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి మండల పరిధిలోని చెన్నమ్మక్కపల్లి గ్రామం, దూల్లవారిపల్లె రోడ్డునందు 80 లక్షల రూపాయలతో చేపట్టనున్న బ్రిడ్జి నిర్మాణ పనులకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గతంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉన్నాయని నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి గ్రామానికి సిమెంట్ రోడ్లు, తారు రోడ్లు, వేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం రోడ్ల నిర్మాణాలకు, బ్రిడ్జి నిర్మాణాలకు అధిక నిధులు ఖర్చు చేస్తూ అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం ఈ ఆరు మండలాలలోని ప్రతి గ్రామానికి సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు ఏర్పాటు చేసి గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. దూల్లవారిపల్లె రోడ్డునందు 80 లక్షల రూపాయలతో చేపట్టనున్న బ్రిడ్జి నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి క్వాలిటీ మెటీరియల్ వాడాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యత లోపం కనిపిస్తే సహించేది లేదన్నారు

### ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చే

# అర్జీలను నిర్లక్ష్యం చేయరాదు

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



చిన్నమండెం, జనవరి 19 ప్రబాతవార్త :

ప్రజాదర్బార్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారిపల్లెలోని తమ నివాసం నందు మంత్రి ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేడు ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అధికారులు ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చే సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు చిన్నచిన్న భూ సమస్యలను మండల స్థాయిలో పరిష్కరించి తమ పరిధిలో పరిష్కరించలేని సమస్యలను ఆర్డిఓ, జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. రాబోయే రోజులలో అన్నమయ్య జిల్లాలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇందుకు రెవెన్యూ అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు.

# గుంతలు బాబాయ్ గుంతలు



రైల్వే కోడూరు జనవరి 19 ప్రభాత వార్త:

మండల పరిధిలోని ప్రధాన రహదారి నరకాన్ని చూపిస్తున్నదని ప్రయాణికులు వాహనదారులు బోరున విలపిస్తున్నారు. గత నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన రహదారికి మరమ్మత్తులు చేసి పూర్తిస్థాయిలో లేకుండా చేస్తామని చెప్పి పండగ తర్వాత కూడా ఎటువంటి మరమ్మత్తులు చేయకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మైసూర్వారిపల్లెకు వచ్చిన సందర్భంలో గంటాపదంగా ప్రజల సమక్షంలో పూర్తిగా రోడ్డు ప్రమాదాన్ని అరికడతామని చెప్పి కూడా ఎటువంటి ప్రయోజనాలు చేకూరలేదని నియోజకవర్గ ప్రజలు పూర్తిగా అసంతృప్తినీ వెలుబుచ్చుతున్నారు. రైల్వేకోడూరు నుండి కుక్కల దొడ్డి జిల్లా సరిహద్దు ప్రాంతం వరకు పూర్తిస్థాయిలో ప్రయాణం చేయాలంటే ప్రయాణికుల్లో దడదడలు కలుగుతున్నాయి. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలే కాకుండా వాహనాల పూర్తిస్థాయిలో దెబ్బతిని పోతున్నాయని కూడా వాహనదారులు ఆరోపిస్తున్నారు. అధికారంలో ఉండి కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ కూడా నెరవేరకపోవడం పట్ల ప్రయాణికుల లో ఒకింత ఆగ్రహాన్ని వెలబుచ్చుతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు ముఖ్యమంత్రి ఆదేశాలను పాటించి గుంతలను వేగవంతంగా పూడ్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి



చిన్నమండెం, జనవరి 19 ప్రభాతవార్త :

క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మల్లూరు గ్రామంలో మల్లూరు యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు మంత్రి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ప్రతి ఒక్కరు క్రీడలలో పాల్గొని తమ శరీర దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి ఓడినవారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటలలో గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. రాయచోటి నియోజకవర్గంలో క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించి ఈ ప్రాంతానికి క్రీడలలో మంచి గుర్తింపు తీసుకురావడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా మంత్రికి క్రికెట్ నిర్వహకులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా క్రికెట్ పోటీలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 25000, రెండవ బహుమతి 15 వేల రూపాయల నగదు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హాకీ పోటీల్లో విజేతగా కడప జట్టు



మదనపల్లె, జనవరి 19 ప్రభాతవార్త :

పట్టణంలోని జిఆర్‌టిస్కూల్ హాకీ మైదానంలో గత మూడు రోజులుగా జరిగిన 14వ హాకీ రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాలుర హాకీ క్రీడాపోటీల్లో కడప జట్టు గెలుపొందింది. రెండవ స్థానంలో అనకాపల్లె జట్టు నిలిచింది. ప్రథమ స్థానంలో గెలుపొందిన జట్టుకు ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి, టౌన్‌బ్యాంకు ఛైర్మెన్ విద్యాసాగర్‌లు మెమోంటలు అందించారు. ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన జట్టుకు రాష్ట్ర హాకీ అధ్యక్షులు చాణిక్యరాజు మెమోంటోలు ఆందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడురోజులు పాటు జరిగిన హాకీ టోర్నమెంటులో వివిద జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొని హాకీ ఆడడం సంతోషకరమన్నారు. హోరాహోరీగా జరిగిన హాకీ క్రీడాకారులను వారు అభినందించారు. అనంతరం రిటైర్డు ఫిజికల్ డైరెక్టర్ మణిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్యజిల్లా హాకీ అధ్యక్ష, కార్యదర్శి శివప్రసాద్, కోశాధికారి థామస్, కోచ్ నౌషాద్, కన్వీనర్ హితేష్‌రావు, పీడిలు శివప్రసాద్, ట్రెజరర్ ప్రసాద్‌రెడ్డి, టౌన్‌బ్యాంక్ సిఈఓ పివి.ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి హామీలకు 24 గంటల్లోనే కార్య రూపం








కడప, జనవరి 19 : ప్రభాత వార్త:

మైదుకూరు పట్టణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వెళ్తూర్ల విష్ణు వందన కుటుంబానికి.. ఇచ్చిన హామీలను 24 గంటల్లోపే తీర్చేందుకు.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబందిత అధికారులతో కలిసి తక్షణ చర్యలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మరింత బలం చేకూరేలా.. రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రత్యక్షంగా అందిన వినతుల పట్ల జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తక్షణమే స్పందించారు. వినతులు అందిన 24 గంటల్లోపే అర్జీదారులకు పరిష్కార నివేదికను అందివ్వడం జరిగింది. వివరాల్లోకి వెళితే స్వర్ణ ఆంధ్రా, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా.. స్వచ్ఛత దివస్ (ప్రతి నెల 3వ శనివారం) అమలుకు శ్రీకారం చుట్టేందుకు శనివారం మైదుకూరు మున్సిపాలిటీకి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినాయకనగర్ లో నివాసముంటున్న వేల్తుర్ల విష్ణు వందన నివాసాన్ని సందర్శించారు. తడిచెత్త, పొడిచెత్తను వేరు చేసి.. చెత్త ద్వారా సంపదను సృష్టించవచ్చు అన్న.. ప్రభుత్వ సూచనలను తూచా పాటిస్తూ ఇంట్లోనే కిచెన్ గార్డెన్, పూల మొక్కలను పెంచుతూ.. ఎందరో మహిళలకు ఆదర్శంగా నిలిచిన గృహిణీ విష్ణు వందనను అభినందిస్తూ.. వారి కుటుంబ జీవన స్థితిగతులను, కుటుంబ సభ్యుల విద్య ఉద్యోగ ఉపాధి ఆదాయ వనరులను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వందన కుటుంబ సభ్యులు వారి కుటుంబ జీవనం మెరుగు కోసం, కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసుకునేందుకు... ప్రభుత్వ సాయం కోరుతూ వినతి పత్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రికి అందజేయడం జరిగింది. వారికి తప్పక సాయం చేస్తామని హామీఇస్తూ.. అర్హతలను బట్టి వెంటనే.. వారి కుటుంబానికి అవసరమైన సహకారాన్ని అందించాలని జిల్లా యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి అదేశించడం జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా.. సంబంధిత అధికారులతో మాట్లాడి.. 24 గంటల లోపే అర్జీదారుల కుటుంబానికి పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టారు. అందులో భాగంగానే.. ఆదివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ తోకలిసి విష్ణు వందన నివాసానికి వెళ్లారు. ఆ కుటుంబానికి సంబంధించి మొత్తం 6 వినతులు అందగా.. రెండింటిని వెంటనే తీరుస్తూ మిగతా వాటికి సంబంధించి.. వారి అర్హతలు, ప్రభుత్వ నిబంధనలు, షరతులకు లోబడి వారు కోరిన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. 1) వి.సుబ్బారాయుడుకు డిఆర్డీఏ ద్వారా వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేస్తూ అనుమతి పత్రాన్ని అందించడం జరిగింది..2) రెండు కాళ్ళు పనిచేయని లక్ష్మీదేవికి డిఎంహెచ్ఓ, ఆరోగ్యశ్రీ ద్వారా.. ప్రభుత్వం నుండి వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది. .3) ఉపాధి కోసం వెల్డింగ్ మిషన్ కోసం ఆర్థిక సాయం కోరిన వీర ప్రసాద్ కు పరిశ్రమల శాఖ, మెప్మా ద్వారా ఆర్థిక సాయం అందించేందుకు వారి నుండి కొటేషన్ కూడా తీసుకోవడం జరిగింది. .4) గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విష్ణు వందనకు నైపుణ్యాలను పరిశీలించి డిఆర్డీఏ శాఖలో ఔట్ సోర్సింగ్ ద్వారా డేటా ఎంట్రీ ఆపరేటర్ గా ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు. 5) జీవనోపాధి మెరుగు కోసం టాక్సీ వాహనం (ఎత్రిగా) కొనుగోలు చేసేందుకు.. వి.నాగేంద్ర బాబుకు ఆర్థిక సాయం అందించేందుకు బీసీ కార్పోరేషన్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగింది. 6) బి.టెక్ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగ ప్రయత్నంలో ఉన్న నీరజ్ చందుకు.. అర్హత ప్రమాణాలను బట్టి.. జాబ్ మేళా సమయంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారికి జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతిపత్రాలు అందించిన వెంటనే.. ఆయన ఇచ్చిన హామీల మేరకు.. 24 గంటల్లోపే క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా అధికారులు తమ ఇంటికొచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలు తీసుకోవడం అభినందనీయం అని.. విష్ణు వందన కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పిజిఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ) విధానం.. అర్జీదారుల్లో ప్రభుత్వంపై మరింత నమ్మకాన్ని పెంపొందిస్తోందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోడిఆర్డీఏ, మెప్మా పీడీలు ఆనంద్ నాయక్, సురేష్ రెడ్డిలు, బీసీ కార్పోరేషన్ ఈడీ జయసింహ, స్థానిక రెవెన్యూ, మున్సిపల్, మెడికల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వారిపై చెడు ప్రభావం పడేలా..



ఏం తల్లో ఏమో! పిల్లలను సరిగా పట్టించుకోదు.. సమయానికి వండి పెట్టదు.. అంత చిన్న వాళ్లపై దెబ్బ ఎలా వేయాలనిపిస్తుందో.. పక్కవాళ్లు తమ చిన్నారులతో ప్రవర్తించే తీరుపై ఇలా ఎప్పుడోకప్పుడు ఇంట్లో మాట్లాడు కుంటూనే ఉంటాం కదా? మన పెంపకం తో పోలిస్తే ఆ పిల్లలకు ఏదో అన్యాయం జరిగి పోతోందని భావిస్తాం కానీ.. అది మనవాళ్లపై చెడు ప్రభావం పడేలా చేస్తుందని తెలుసా?

తమ పిల్లలు ఆరోగ్యంగా, సంతోషంగా పెరగాలనే ఏ తల్లి అయినా కోరుకునేది. ఎంత ఓపికగా ఉందామనుకున్నా కొన్నిసార్లు శరీరం సహకరించకపోవడం, కుటుంబ పరిస్థితులు వగైరా సహనాన్ని కోల్పోయేలా చేస్తాయి. దాంతో ఓ దెబ్బ వేస్తారు. పోనీ.. ఆఫీసులోనో, బయటికి వెళ్లినప్పుడో ఆలస్యమవుతుంది. దీంతో కాస్త ఆలస్యంగా వండి పెట్టారు. ఇవన్నీ తప్పా ఒప్పా అన్నది పక్కన పెడితే. వీటి గురించి పదే పదే మాట్లాడితే ఆ దుష్ప్రభావం పడేది మీ పిల్లల మీదే చిన్నారులకు అమ్మానాన్నలే తొలి మార్గదర్శకులు. చాలా విషయాలు మిమ్మల్ని చూసే నేర్చుకుంటారు. మీరిలా వాళ్ల తీరు బాలేదు అని అసహనాన్ని చూపిస్తున్నాం అనుకుంటున్నారు కానీ. పిల్లలకీ ఆ అసహనాన్ని తెలియకుండానే అలవాటు చేస్తున్నారు. దీంతో వాళ్లు అన్నకున్నది ఏది జరగకపోయినా దాన్నే ఇంట్లోనూ ప్రదర్శింస్తుంటారు. ఆ ఇంటి పరిస్థితులు మనకు తెలియదు.. అయినా జడ్జ్ చేసేసైతం. అంటే అవతలివాళ్లవైపు నుంచి ఆలోచించాల్సి న అవసరం లేదన్నది నేర్పిస్తున్నట్లేగా?

పైగా వాళ్లఇక ఏది ఇవ్వకపోయినా మంచి అమ్మానాన్నలేనా అని ఆలోచిస్తారట. ఇతరుల తల్లిదండ్రులు అన్నీ అమరుస్తుంటే వాళ్లే సరైన అమ్మానాన్నలు అనీ భావిస్తారట. అంతేకాదు, చిన్న చిన్న విషయాలకే నెగెటివ్‌గా ఆలోచించడం నేర్చుకుంటారనీ చెబుతున్నారు నిపుణులు. కాబట్టి, పిల్లల ముందు అలా ఇతర తల్లిదండ్రుల గురించి నిందిస్తూ మాట్లాడొద్దు. ఇంకా వీలుంటే వాళ్ల లేనప్పుడో,ఆరోగ్యం బాలేనప్పుడో వీలైనంత సాయం చేయండి. ఇతరులతో మంచిగా మెలగడం, సాయం చేయడం వంటివి నేర్పినవారవుతారు. □

# సంప్రదాయ స్వీట్లతో నోళ్లు తీపి చేస్తూ..



తినే పదార్థాల నుంచి తాగే పానీయాల దాకా.. ప్రస్తుతం మార్కెట్లో అన్నీ కల్తీ అవుతున్నాయి. ఎక్కువ రోజులు నిల్వ ఉండేందుకు వీటిలో ప్రిజర్వేటివ్స్ కలపడం, కంటికి ఇంపుగా కనిపించేందుకు వీటి తయారీలో ఆర్టిఫిషియల్ రంగులు వాడడం.. ఎక్కడ చూసినా ఇలాంటి పాశ్చాత్య పద్ధతులే దర్శనమిస్తున్నాయి. ఇలాంటి తరుణంలో భారతీయ ఆహార సంప్రదాయాలకు విలువ నిస్తున్నారు బెంగళూరుకు చెందిన శ్వేతా రాజశేఖర్. కనుమరుగవుతోన్న ప్రాచీన పాకశాస్త్ర పద్ధతుల్ని వెలికి తీసి.. ఆ సూత్రాలతో ఆరోగ్యకరమైన మిఠాయిల్ని తయారు చేస్తున్నారామె. పాశ్చాత్య పోకడలు రాజ్యమేలుతున్న తరుణంలోనూ సంప్రదాయ స్వీట్లతో భారతీయుల నోళ్లు తీపి చేస్తూ.. నాటి మధురిమల్ని అందిస్తున్నారు శ్వేత. మరి ఆమె సక్సెస్ గురించి తెలుసుకుందాం..

**వ్యాపారమంటే ఇష్టం !....** నాకు ముందు నుంచీ వ్యాపారంలో స్థిరపడాలని కోరిక! పెళ్లయ్యాక ఇది మరింత బలపడింది. ఎందుకంటే నా భర్త విశ్వనాథ్ కూడా వ్యాపారవేత్తే! ప్రస్తుతం ఆయన ఇళ్ల నిర్మాణం, వ్యవసాయానినకి సంబంధించిన వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. మాకు అబ్బాయి పుట్టేదాకా ఉద్యోగంలో కొనసాగిన నేను.. ఆపై జాబ్ వదిలేసి కొన్నాళ్లు ఇంటికే పరిమితమయ్యా. నా కొడుకు కాస్త పెద్దయ్యాక మావారి వ్యాపారంలో చేరాను. ఈ క్రమంలో వ్యవసాయ రంగానికి సంబంధించిన విషయాలు, వ్యాపార మెలకువలు నేర్చుకున్నా. నేనే సొంతంగా వ్యాపారం ప్రారంభించాలన్న ఆలోచనకు వచ్చా. అది కూడా కనుమరుగవుతోన్న మన దేశ సంస్కృతీ సంప్రదాయాల్ని ప్రతిబింబించేలా ఉండాలనుకున్నా. అయితే ముందు నుంచీ నేను ఫుడ్ లవర్‌ని. అందులోనూ స్వీట్స్‌ని బాగా ఇష్టంగా తింటాను. 2020లో ఇండియా స్వీట్ హౌజ్ పేరుతో వ్యాపారం ప్రారంభించేలా చేసింది. అంటారు శ్వేత.

**అందుకే.. మా స్వీట్లు ప్రత్యేకం....** సాధారణంగా స్వీట్ల తయారీలో పాలు, వెన్న, నెయ్యి.. వంటి పదార్థాల్ని ఎక్కువగా వాడుతుంటారు. అయితే వీటిలోనూ మార్కెట్లో ఎక్కువగా కల్తీ ఉత్పత్తులే దొరుకుతున్నాయని గ్రహించిన శ్వేత.. అక్కడి నీలమంగళ అనే ప్రాంతంలో కర్మ ఫార్మ్స్ పేరుతో 20 ఎకరాల్లో ఓ వ్యవసాయ క్షేత్రాన్ని నడుపు తున్నారు. వివిధ రకాల మొక్కలు, చెట్లతో అలరాలే ఈ తోటలో పశుపోషణను ప్రధానంగా నిర్వహిస్తున్నారామె. మా ఫామ్‌లో దాదాపు 150 ఆవులున్నాయి. వీటి నుంచి తీసిన చిక్కటి పాలు. ఈ పాలతో తయారుచేసిన వెన్న, నెయ్యి.. వంటి స్వచ్ఛమైన పదార్థాల్ని మా స్వీట్ల తీయారీలో వాడుతున్నాం. అలాగే ఎక్కడా ప్రిజర్వేటివ్స్, ఆర్టిఫిషియల్ కలర్స్ ఉపయోగించకుండా.. సహజసిద్ధంగా, ప్రాచీన పాకశాస్త్ర పద్ధతుల్లో వీటిని తయారు చేస్తున్నాం. అలాగే ఈ మిఠాయిల తయారీలో చక్కెరకు బదులు బెల్లాన్ని ఉపయోగిస్తున్నాం. ప్రస్తుతం మా వద్ద అంజీర్ బర్ఫీ, కాజూ బర్ఫీ, కాజూ కత్లి, డ్రైఫ్రూట్ లడ్డూ, కొబ్బరి బర్ఫీ, పదుల సంఖ్యలో బెంగాలీ స్వీట్లు, ఆయా రాష్ట్రలకు సంబంధించిన ప్రత్యేకమైన స్వీట్లు తయారుచేస్తున్నాం. అలగే స్నాక్స్, పానీయాలు, చాట్స్.. వంటివీ మా వద్ద దొరుకుతాయి. ఇక ఆయా కాలాల్లో దొరికే పండ్లతో నోరూరించే మిఠాయిలు, పానీయాలు, వినియోగదారుల్ని ఆకట్టుకుంటాయి. అంటూ తన వ్యాపారం గురించి చెబుతున్నారీ బిజినెస్ లేడీ.

**ప్యాకింగూ సహజంగానే....** స్వీట్ల తయారీలోనే కాదు..



వాటిని వినియోగదారులకు అందించే ప్యాకేజింగ్ కోసం కూడా సహజసిద్ధమైన పద్ధతుల్నే అనుసరిస్తున్నారు శ్వేత. ఈ క్రమంలో ఆకర్షణీయమైన ప్యాకేజింగ్‌ని అందిస్తూనే.. ఆ బాక్సుల్ని తిరిగి ఇతర అవసరాల కోసం ఉపయోగించుకోవచ్చుంటున్నారామె. నా వల్ల నా వ్యాపారం వల్ల పర్యావరణానికి హాని కలగకూడదనేది నా సిద్ధాంతం. అందుకే స్వీట్ల ప్యాకేజింగ్‌కీ ఒకసారి వాడి పడేసేవి కాకుండా.. తిరిగి ఉపయోగించుకునే స్వీట్ బాక్సులు, కంటెయినర్స్‌నే వాడుతున్నా. అలాగే ఆయా సందర్భాల్ని బట్టి మా ప్యాకేజింగ్ కూడా విభిన్న శైలిలో ఉంటుంది. అందుకే స్వీట్ల రుచిలోనే కాదు.. ప్యాకేజింగ్ లోనూ మీ స్టైలే వేరు అంటుంటారు చాలామంది కస్టమర్లు. అంటూ చెప్పుకొచ్చారు శ్వేత.

**బ్యాలన్సింగ్.. తేలికే !...** తన వ్యాపారంతో నలుగురూ ఉపాధి పొందాలని కోరుకున్న శ్వేత. తన సంస్థలో ఎక్కువమంది మహిళల్ని పనిలో పెట్టుకున్నట్లు చెబుతున్నారు. నా చుట్టూ ఉండే మహిళలకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో నా సంస్థలో మహిళల్నే ఎక్కువగా పనిలో పెట్టుకున్నా. ఇక చాలామంది మీరు ఇటు ఇంటిని, అటు బిజినెస్‌ను ఎలా బ్యాలన్స్ చేయగలుగుతున్నారు అని అడుగుతుంటారు. నా దృష్టిలో ఇది కష్టమనుకుంటే కష్టం. తేలిక అనుకుంటే తేలిక. సరైన ప్రణాళిక, సమయపాలనతోనే ఈ రెండింటినీ బ్యాలన్స్ చేయగలుగుతున్నా. అలాగే మా వారి ప్రోత్సాహం కూడా నన్ను ముందుకు నడిపిస్తోంది. సవాళ్లు అనేవి ప్రతి రంగంలో సహజం. వాటిని అధిగమించి, సృజనాత్మకంగా ఆలోచించినప్పుడే ఉన్నత స్థితికి చేరుకోగలం.. అంటూ తన మాటలతో ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తల్లో స్ఫూర్తి నింపుతున్నారీ మామ్ అంత్రప్రెన్యూర్. ప్రస్తుతం బెంగళూరు వ్యాప్తంగా 30కి పైగా స్టోర్స్‌ని ఏర్పాటుచేసిన శ్వేత.. త్వరలోనే ఇతర రాష్ట్రాలకూ తన వ్యాపారాన్ని విస్తరించనున్నట్లు చెబుతున్నారు. □

# తేనెతో ఆ మచ్చలు దూరం



తేనె వల్ల ఎన్నో ప్రయోజనాలున్నాయన్న విషయం తెలిసిందే. ఆరోగ్యానికే కాదు.. సౌందర్య పరిరక్షణలోనూ తేనె ఎంతగానో ఉపయోగపడు తుంది. మరి అదెలాగో తెలుసుకోవాలనుకుంటున్నారా?

- కాలి గాయాల పైన తేనెను పూయడం నల్లమచ్చలు పడవు.
- మొటిమల మీద తేనెను రాయడం వల్ల అతి త్వరగా తగ్గుతాయి.
- తేనె రాయడం వల్ల మొటిమల మచ్చలు చర్మపు రంగులో కలిసిపోతాయి.
- తేనె చర్మకాంతిని పెంచడమే కాకుండా చర్మంలో తేమ ఉండేలా చేసి మృదువుగా మారుస్తుంది. అంటే చక్కటి మాయిశ్చరైజర్‌గా ఉపయోగపడుతుందన్న మాట.
- మోచేతులు, మోకాళ్ల దగ్గర చర్మం పల్లగా మారిందా..? తేనెను పూయడం వల్ల ఈ నలుపు తగ్గి మృదువుగా మారుతుంది. పరగడుపున తేనె, నిమ్మరసం కలిపి తీసుకోవడం వల్ల త్వరగా సన్నబడే అవకాశాలు ఎక్కువ.
- రోజూ తేనెను తీసుకోవడం వల్ల రక్తశుద్ధి జరిగి చర్మం కాంతులీనుతుంది.



**ఇవి కూడా...**

- తేనె జుట్టుకు సహజ కండిషనర్‌గా ఉపయోగపడుతుంది.
- తేనె, ఆలివ్ ఆయిల్ కలిపి జుట్టుకు పట్టించి అరగంట తర్వాత తల స్నానం చేయడం వల్ల జుట్టు పట్టులా మెరుస్తుంది.
- తలస్నానం చేసేముందు తేనె, పాలు కలిపి తలకు పట్టిస్తే జుట్టు ఒత్తుగా, ఆరోగ్యంగా తయారువుతుంది.
- టీ, కాఫీ, జ్యూస్, స్వీట్స్, సలాడ్స్‌లో చక్కెరకు బుదులుగా తేనెను వాడొచ్చు. దీనివల్ల బరువు తగ్గే అవకాశాలుంటాయి. □

# సాధనం చిన్నది.. సాయం పెద్దది

ఘాటైన పరిమళాలు వెదజల్లే వెల్లుల్లిని అనేక వంటల్లో ఉపయోగిస్తాం. వీటిని వంటకు అనుకూలంగా మెదిపేందుకు వీలుగా ఉండే పరికరం మాన్యువల్ గార్లిక్ గ్రైండర్ అతి తక్కువ బరువుతో, ఆకర్షణీయంగా కనిపించే ఈ సాధనానికి కరెంట్‌తో పనిలేదు. దీంతో వెల్లుల్లి మాత్రమే కాదు పండ్లు, అల్లం, ఉల్లి, టొమాటోలు-ఇలా అన్నిటికీ ఉపయోగించవచ్చు. ఈ చిన్న సాధనం వంటలో ఎంతో సాయం చేస్తుంది. సిలికాన్ బేస్ వల్ల స్థిరంగా ఉంటుంది. ఎక్కువకాలం



# రక్తహీనత లేకుండా..



వర్షం సాక్షిగా వీలైనప్పుడల్లా వేడివేడి మొక్కజొన్న పొత్తును లాగిం చేస్తాం కదా.. ఏదో కాలక్షేపానికి తినడమే కాదు. ఇది ఆరోగ్యానికి కీ ఎంతో మేలు చేస్తుంది. ఎలాగంటే..

- మహిళలు ఎక్కువగా ఎదుర్కొనే రక్తహీనత సమస్య నుంచి రక్షిస్తుంది. రక్తాన్ని వృద్ధిచేస్తుంది.
- దీన్ని తరచూ తింటే పేగులకు బలం చేకూరుతుంది.
- మూత్రపిండాల సమస్యలను నివారించడానికి తోడ్పదుతుంది.
- మూత్రపిండాల్లోని రాళ్లను కరిగించడానికీ సాయపడుతుంది.
- పక్క తడిపే అలవాటును మాన్పించాలంటే.. తరచూ దీన్ని పిల్లలకు తినిపించాలంటారు నిపుణులు.
- ఇది మూత్రంలో మంటను తగ్గిస్తుంది.
- ఈ కాలంలో తరచూ వచ్చే జలుబూ, దగ్గుల నివారణకు ఉపయోగపడు తుంది.

# ఒక్క ఆపిల్‌లో..

ఒక్క ఆపిల్ లో పదికోట్ల బ్యాక్టీరియా ఉంటుంది. రోజుకో ఆపిల్ తింటే.. ఎన్నో రకాల వ్యాధుల నుంచి తప్పించుకోవచ్చని మనకు తెలుసు. కానీ, ఒక్క ఆపిల్‌ను తింటే 10 కోట్ల బ్యాక్టీరియాలు మన పొట్టలోకి చేరినట్టే అని మీకు తెలుసా! మరీ అంత ఆశ్చర్య పోకండి. అదంతా మనకు మంచి చేసే బ్యాక్టీరియానే! అవును .. 240 గ్రాముల బరువున్న ఒక ఆపిల్‌లో సుమారు 10 కోట్ల బ్యాక్టీరియా ఉంటుందట. తాజాగా ఆస్ట్రియాలోని గ్రాజ్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ చేసిన పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది. ఆపిల్‌లోని కాడ, గుజ్జు, విత్తనాలు, తొక్క.. ఇలా ప్రతి భాగమూ.. బ్యాక్టీరియా మయమేనట. ఇక గుజ్జు, విత్తనాలైతే బ్యాక్టీరియా హాట్‌స్పాట్‌లే. అయితే, సేంద్రియ పద్ధతుల్లో పండించిన ఆపిల్ రకాలే ఉత్తమం అంటు న్నారు పరిశోధ నలు. ఎందుకంటే, ఈరెండు రకాల ఆపిల్ పండ్లలో బ్యాక్టీరియా సంఖ్యలో పెద్దగా మార్పు లేనప్పటికీ, అందులో ఉండే మంచి బ్యాక్టీరియాలో మాత్రం తేడా ఉంటుందట. పంట పండే ప్రాంతం, భద్రపరిచే విధానాలను బట్టి వాటిలోని మైక్రోబయోమ్‌ల కంపోజిషన్ మారిపోతుందట. దాన్నిబట్టే ఆపిల్ రంగూ, రుచీ, రూపంలోనూ మార్పులొస్తాయట.



ఏదిఏమైనా ఈ ఆపిల్‌లో ఓ బ్యాక్టీరియా సామ్రాజ్యమే ఉందన్నమాట! ఇంతకూ ఈరోజు మీరు మీ పొట్టలోకి ఎన్ని కోట్ల బ్యాక్టీరియాను పంపారు.

# వర్షాకాలంలో వంటింట్లో !

ఈ సీజన్‌లో నిత్యావసర వస్తువులు, కాయగూరలు, పండ్లు, ఆకుకూరలు, మిగిలిన ఆహార పదార్థాలను సరైన పద్ధతిలో నిల్వ చేయాల్సి ఉంటుంది. లేదంటే త్వరగా పాడయ్యే ప్రమాదం ఉంది.

అత్యవసరానికి ఉపయోగపడేలా కట్ చేసి ఫ్రిజ్‌లో భద్రపరిచే క్యారెట్, బీన్స్, అలాగే ఒలిచిన బఠాణీ, మొక్కజొన్న గింజలను పొడి డబ్బాల్లో నింపాలి. తడి లేదా చెమ్మను పీల్చే సిలికా జెల్ ప్యాకెట్స్ మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. వీటిని ఈ డబ్బాల్లో ఉంచితే చాలు.కట్ చేసిన కూరగాయల నుంచి వచ్చే తేమను ఈ ప్యాకెట్స్ పీల్చుకోవడంతో పాడవకుండా ఉంటాయి. అలాగే కూరగాయలను ముందుగా తడి లేకుండా పొడి వస్త్రంతో తుడిచి గాలికి ఆరనివ్వాలి. ఆ తర్వాత పొడిగా ఉండే ప్లాస్టిక్ కవర్లలో నింపి లోపల కాస్తంత చోటు ఉండేలా వదులు చేసి అందులో టిష్యూ ఉంచాలి. కవర్‌ను గాలి చొరబడకుండా ముడి వేయాలి. వీటని ఫ్రిజ్‌లో ఉంచితే చాలు. కాయగూరల నుంచి వచ్చే తేమను టిష్యూ పీల్చుకుంటుంది. దీంతో వారం రోజులపాటు కవర్లలో ఉన్నవి తాజాగా ఉంటాయి. అలాగే ఆకుకూరలను పేపర్‌టవల్‌లో చుట్టి, ఆ తర్వాత పొడి ప్లాస్టిక్ కవర్లలో ఉంచి ఫ్రిజ్‌లో నిల్వ ఉంచితే చాలు. వారం రోజులైనా పాడవకుండా ఉంటాయి. అంతేకాదు,ఓ డబ్బాలో అడుగున టిష్యూ పరిచి కరివేపాకు లేదా కొత్తిమీర నిపాలి. తిరిగి పైన మరో పేపర్‌టవల్ కప్పి డబ్బా మూత పెట్టాలి. భద్రపరిస్తే రెండు వారలకు పైగా తాజాగా ఉంటాయి.



**ఆహార పదార్థాలు..** అన్నం మిగిలిన కూరలు తదితర ఆహార పదార్థాలనుఫ్రిజ్‌లో భద్రపరచాలనుకుంటే ముందుగా చల్లార్చి ఆ తర్వాతే నిల్వ ఉంచాలి. అలా కాకుండా వేడివేడి పదార్థాలను ఉంచితే వాటి నుంచి వచ్చిన ఆవిరి అందులోనే ఉండి ఆహారాన్ని పాడయ్యేలా చేస్తుంది. అలాగే ఫ్రై చేసిన ఆహారపదార్థాలు ఈ సీజన్‌లో త్వరగా మెత్తబడతాయి. అలా కాకుండా ఉండాలంటే అడుగున పేపర్‌టవల్ పీల్చుకొని ఆహారపదార్థాన్ని మెత్తబడనివ్వకుండా, క్రిస్పీగా ఉంచు తుంది. అలాగే పప్పుదినుసులు నింపే డబ్బాల్లో ఒక ఎడుమిర్చి లేదా బిరియానీ ఆకు వేసి మూత పెడితే మంచిది. వాతావరణంలోని తేమకు పురుగుపట్టదు. వంటింటి దిమ్మ, కబోర్డుల వద్ద పరిశుభ్రత పాటించాలి. కడిగిన గిన్నెలను అరనిచ్చి పొడి వస్త్రంతో తుడిచిన తర్వాతే అలమరలలో సర్దుకోవాలి. లేదంటే ఆ చెమ్మకు బొద్దింకలు లేదా చిన్నచిన్న పురుగులు చేరతాయి. వంటగదికి ఎగ్జాస్ట్ ఫ్యాన్ తప్పనిసరి. అప్పుడే వంటగది పొడిగా పొడిగా ఉండి, బ్యాక్టీరియాలకు నివాసం కానివ్వదు.

# అరచేతులు మృదువుగా..



**ఉదయం టిఫిన్లు,** మధ్యాహ్నం భోజనం, రాత్రికి మళ్లీ ఏ చపాతీలో, పుల్కాలో చేసుకుంటాం. ఇదంతా ఒక ఎత్తయితే వంట అయిన తర్వాత పాత్రలు శుభ్రం చేసుకోవడమైతే పెద్ద ప్రవాసమే. గిన్నెలో డిష్‌వాష్ లిక్విడ్ పోసుకుని దాంట్లో స్పాంజి ముంచి పాత్రలను గట్టిగా రుద్దితే గానీ మురికిపోదు. ఈ పనులన్నీ ఎంత జాగ్రత్తగా చేసినా.. లిక్విడ్ అంటుకుని కొన్నాళ్లకు మెత్తగా ఉండే అరచేతులు కాస్తా గరుగ్గా మారిపోతాయి.కొందరికైతే అలర్జీలూ వచ్చేస్తాయి. ఈ బాధలన్నీ లేకుండా ఉండాలంటే ఇలాంటి బ్రష్ మన దగ్గర ఉంటే చాలా సౌకర్యంగా ఉంటుంది. పాత్రలను శుభ్రంచేసే లిక్విడ్‌ను దీంట్లోనే పోసుకుని పైన పట్టుకుని పాత్రలను రుద్దుకుంటే సరిపోతుంది. పైగా జారిపోకుండా పట్టుకోవడానికి ఇది అనువుగానూ ఉంటుంది.

# నిస్వార్థ సేవా తత్పరులు లేబాక తులసి రెడ్డి

ప్రొద్దుటూరు జనవరి 20 ప్రభాతవార్త

ప్రముఖ న్యాయవాది నిష్కలంక సేవ తత్పరులు స్నేహానికి ప్రతిరూపం లేబాక తులసి రెడ్డి మరణం మనందరి దురదృష్టమని పలువురు వక్తలు స్నేహితులు కుటుంబ సభ్యులు కొనియాడారు. ఆదివారం స్థానిక జార్జ్ కారొనేషన్ క్లబ్ లో లేబాక తులసిరెడ్డి సోదరుడు లేబాక గంగిరెడ్డి తో పాటు పలువురు స్నేహితులు సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా పాల్గొన్న ప్రముఖులు లేబాక తులసిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమానికి నరాల రామారెడ్డి అధ్యక్షత వహించగా పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ పరోపకారి, మంచి వ్యక్తి సేవా తత్పరుడు తులసిరెడ్డి అన్నారు. దాదాపు 1500 మంది విద్యార్థిని విద్యార్థులకు ఆయన ఉచిత కళాశాల సీట్లు అందించారని గుర్తు చేశారు. అడిగితే సహాయం చేసే వారిని చూసి వుంటామని, కానీ అడగకుండా సహాయం చేసే వారు లేబాక తులసిరెడ్డి అన్నారు. తులసి అకులోని సుగుణాలు ఇమడ్చుకున్న వ్యక్తి లేబాక తులసిరెడ్డి అన్నారు. విద్యార్థి దశలోనే విద్యార్థుల కోసం పోరాడిన మహనీయుడని వివరించారు. వివాహం చేసుకుంటే స్వార్థం పెరుగుతుందన్న భావనతో వివాహ జీవితానికి దూరంగా ఉంటూ మానవ సంబంధాల కోసం పరితపించే వ్యక్తి లేబాక తులసి రెడ్డి అని అన్నారు. అనంతపురం ఎస్కే యూనివర్సిటీ పరిధిలో నిర్వహించిన సంస్కరణ సభలో సుమారు 300 మంది పాల్గొన్నారు అంటే తులసి రెడ్డి వ్యక్తిత్వం ఎలాంటిదో అర్థమవుతుందన్నారు. ఇంకొంత కాలం జీవించి వుంటే బాగుండేదని అనుకొనే వ్యక్తి లేబాక తులసిరెడ్డి అని కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రస్తుతం లేబాక తులసిరెడ్డి మన మధ్య భౌతికంగా జీవించి లేకున్నా మిత్రులు, సన్నిహితుల హృదయాలలో సదా అమరుడని వివరించారు. వక్తలు లేబాక తులసిరెడ్డి తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జార్జ్ కారొనేషన్ క్లబ్ జనరల్ సెక్రటరీ పురుషోత్తం రెడ్డి, అనంతపురం జడ్పీ సీఈఓ రామచంద్రారెడ్డి, డాక్టర్ స్వరూప్ కుమార్ రెడ్డి సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి, డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి, న్యాయవాదులు ఈ.వి. సుధాకర్ రెడ్డి, శివ చంద్రారెడ్డి, జింకా విజయలక్ష్మి, స్పందన సేవా సంస్థ అధ్యక్షులు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, గౌతమి కాలేజీ అధినేత నాగూర్, ఆర్యవైశ్య సభ కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ వెంకట శివారెడ్డి, ఇంచార్జ్ డిఇఓ రాజగోపాల్ రెడ్డి, ఈశ్వర రెడ్డి, అనంతపురం మున్సిపల్ కమిషనర్ వేంపల్లి మల్లికార్జున రెడ్డి, రామ సుబ్బారెడ్డి, వేమన సేవా సమితి అధ్యక్షుడు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, కార్యదర్శి గజ్జల వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




CHANGE OF NAME

1, ayesha d/o pathan mehdi basheer khan resident of D.NO. 8/8 saiva pura street YSR kadapa district AP 56001 have changed by name to PATHAN AYESHA KHANAM for all future purposes Mohammad Rafiq Khan s/o late phatan hassan khan resident at D.NO. 8/8 saiva pura street YSR kadapa district AP 516001 have changed by name to PATHAN MOHAMMED RAFIQ KHAN for all future purposes

# సామాన్య ప్రజలకు కూడా అర్థమయ్యే భాషలో వేమన పద్యాలు

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 19, ప్రభాతవార్త :



వేమన మాటలు వెలకట్టలేని మూటలు అని వేమన సేవా సమితి గౌరవాధ్యక్షులు డాక్టర్ నాగ దస్తగిరి రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణ నడిబొడ్డున వున్న ఆగస్త్యేశ్వరాలయంలో వేమన సేవా సమితి ఆధ్వర్యంలో వేమన జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మొదట గాంధీ రోడ్డు లోని గాంధీ విగ్రహం దగ్గర నుండి వేమన సేవా సమితి ఆధ్వర్యంలో అనిబిసెంట్ పాఠశాల, రాజీవ్ సర్కిల్ మీదుగా శోభాయాత్ర బివిఎస్ థియేటర్ ఎదురుగా ఉన్న వేమన విగ్రహం వరకు సాగింది. ఈ శోభాయాత్రలో మానవతా సంస్థ, అవోపా, ఎస్వీ డిగ్రీ కళాశాల ఎన్సిసి విద్యార్థులు, స్పోర్ట్స్ విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అన్నమయ్య కళాపీఠం సభ్యులు, శివోహం అన్న ప్రసాద సేవా సంఘం సభ్యులు, మేఐహెల్ప్యూ ఫౌండేషన్ సభ్యులు, పౌరాణిక నాటక కళాకారులు, మన ప్రజా సేవాసమితి సంఘ సేవ న్యూస్ ఛానల్ సభ్యులు, బిసి ప్రజా చైతన్య సమాఖ్య సభ్యులు, ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరీ సభ్యులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, విశ్రాంత ఉద్యోగుల సంఘం సభ్యులు కూడా పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం వేమన సేవా సమితి గౌరవాధ్యక్షులు డాక్టర్ నాగ దస్తగిరి రెడ్డి, శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, అధ్యక్షులు మురికూటి సూర్యనారాయణ రెడ్డి వేమన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. తరువాత 10 గంటలకు శివాలయంలోని కాలక్షేప మండపంలో సభను నిర్వహించారు. అధ్యక్షులు మురికూటి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ సమితి కార్యక్రమాలు వచ్చే ఏడాది నుంచి ఇంకా విస్తృతంగా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ నాగ దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ వేమన సంఘంలోని అవినీతిని తన పదునైన ఉపమానాలతో ఎండగట్టారన్నారు. వేమన సాహిత్యం నేటి తరం పిల్లలు అందరూ నేర్చుకుని భావాన్ని గ్రహించి పాటించాలన్నారు. మండల విద్యాశాఖ అధికారిని సావిత్రమ్మ మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ తత్వాన్ని పెంపొందించేందుకు వేమన సేవా సమితి వారు నిర్వహించే పోటీలు సహకరిస్తాయన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డీ.కే చదువుల బాబు మాట్లాడుతూ వేమన అలతి పదాలతో అనంత అర్థాన్ని ఇచ్చే భావాన్ని పద్యాలను రచించారన్నారు. తరువాత విద్యార్థులకు నిర్వహించిన పద్య పఠనం, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో విజేతలైన వారికి నగదు, సర్టిఫికెట్, వేమన శతకం, జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి గజ్జల వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ టి డి వరుణ్ కుమార్ రెడ్డి, శివాలయం చైర్మన్ కొత్తమిద్దె రఘురామి రెడ్డి, రాష్ట్ర భాషోపాధ్యాయ రాష్ట్ర అధ్యక్షులు అంకాల్ కొండయ్య, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు గంగరాజు, మద్దిలేటి, గోపాల్ రావు, చిత్రలేఖను ఉపాధ్యాయులు నాగరాజాచారి, కోశాధికారి సాయికుమార్, సభ్యులు సుధారాణి, రామచంద్ర, పల్లా కృష్ణ, భాగవతార్ యడవల్లి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగివేమన జయంతి ఉత్సవాలు



మదనపల్లె, జనవరి 19 ప్రభాతవార్త :

పట్టణంలోని బెంగుళూరురోడ్డులో ఉన్న రెడ్డిభవన్‌లో రెడ్డిసంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో యోగివేమన జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కసుగొండ మద్దిరెడ్డి పాల్గొని యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజాభివృద్ధికి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షులు టి.రామచంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు వి.సాంబశివారెడ్డి, జాయింట్ సెక్రటరీ సుధాకర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, న్యాయవాది శేషారెడ్డి, కమిటీసభ్యులు తట్టిశ్రీనివాసులురెడ్డి, కరుణాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి, చంద్రారెడ్డి, రామలింగారెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



మదనపల్లె, జనవరి 19 ప్రభాతవార్త :

మున్సిపల్ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని టౌన్‌హాలు నందు మున్సిపల్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు చేపట్టిన 17రోజుల సమ్మె సందర్భంలో సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం హామీలు, జీఓలు రాతపూర్వకంగా ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీలు ఇంతవరకు అమలు చేయలేదన్నారు. మృతి చెందిన కార్మికులకు రెండులక్షలు ఎక్సగ్రేషియా, ప్రమాదవశాత్తు మరణించిన వారికి రూ.7లక్షలు, పదవీవిరమణ వయస్సు 62ఏళ్ళుకు పెంచాలన్నారు. పెండింగ్‌లో ఉన్న పిఎఫ్, ఈఎస్ఐ వంటి సమస్యలు పరిష్కరించాలన్నారు. జిఓనెంబర్ 36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు, డెయిలీవేజ్ కార్మికులకు రూ.26వేలు వేతనం ఇవ్వాలన్నారు. ఈ సందర్బంగా సిఐటియులోకి 50మంది మున్సిపల్ కార్మికులు చేరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజేశ్వరీ, మధురవాణి, ప్రభాకర్‌రెడ్డి, నాగరాజు, రంగనాథ్, మున్సిపల్ కార్మికులు క్రిష్ణప్ప, రమణ, పార్వతి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాస్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

మదనపల్లె, జనవరి 19 ప్రభాతవార్త :



మండలంలోని సిటిఎం గ్రామంలో కబ్జాకు గురైన స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని నల్లగుట్లపల్లె గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఆదివారం ప్రెస్‌క్లబ్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రామస్థులు మాట్లాడుతూ స్థానిక సిటిఎం గ్రామంలో సంక్రాంతి పండుగకు చిట్లాకుప్ప వేసుకోవడానికి ప్రభుత్వం సర్వేనెంబర్ 354లో 1.80సెంట్ల భూమిని కేటాయించిందన్నారు. ఈభూమిని సమీప బంధువులకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై ఇదివరకే ప్రభుత్వ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రామస్థులు సంక్రాంతి పండుగ చేసుకోనివ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు స్పందించి కబ్జాకు గురైన స్థలాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు క్రిష్ణమూర్తి, వెంకటరమణ, నాగేంద్ర, నాగరాజు, రఘు, రెడ్డి లీల, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరం

కేవి.పల్లె, జనవరి 19 ప్రభాతవార్తః

మండలంలోని తీతవగుంటపల్లె పంచాయతీ కుమ్మరపల్లె వద్దాశ్రమంలో ఉచిత వైద్యశిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ వైద్యశిబిరం శ్రీనివాస చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సుమారు 50 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు బ్రహ్మారెడ్డి, వైద్యులు జిలానీ పాల్గొన్నారు.

## సామ్యవాద ప్రజాకవి యోగివేమన

మదనపల్లె, జనవరి 19 ప్రభాతవార్త :

సామ్యవాద ప్రజాకవి వేమన అని బాస్ వ్యవస్థాపకులు, వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ కొనియాడారు. ఆదివారం బాస్ కార్యాలయం నందు యోగివేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వేమన పద్యాల్లో లోకనీతులు, సామాజిక రీతులు, సామాజిక చైతన్యానికి సంబంధించిన అంశాలు అధికంగా ఉంటాయని తెలిపారు. కుటుంబ వ్యవస్థలోని లోటుపాట్లు, మతం పేరుతో జరుగుతున్న అరాచకాలు, విగ్రహారాధనలోని మౌన్యం, కుహనగురువులు, దొంగ సన్యాసుల మీద వేమన తన కలం విదిలించారని తెలిపారు. సామాన్య ప్రజానికానికి వేమన నీతులు దగ్గర అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రజాకవి పోతబోలు రెడ్డప్ప, చాట్ల బయన్న, రవిశంకర్, తలారీ క్రిష్ణ, చంద్రా, నరసింహులు, తరుణ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## పిచ్చికుక్క వీరంగం, 10మందికి తీవ్ర గాయాలు

ములకలచెరువు జనవరి 19 ప్రభాతవార్త

పిచ్చికుక్క దాడిలో పదిమందికి పైగా తీవ్రంగా గాయపడిన సంఘటన ఆదివారం మొలకలచెరువు మండలంలో చోటు. స్థానికులు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ములకలచెరువు మండలంలోని చౌడసముద్రం, దేవలచెరువు, అడవిచేరువు, గట్టుకిందపల్లి గ్రామాల్లో పిచ్చికుక్క వీరంగం చేసింది. మూడు గ్రామాల్లో పర్యటించిన పిచ్చికుక్క సుమారు 15 మందిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. గాయపడిన వారు మొలకలచెరువు ప్రభుత్వ ఆసుపత్రులు చికిత్సలు పొంది మెరుగైన చికిత్సల కోసం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలి వెళ్లారు. ఒకే కుక్క ఇంత మంది పై దాడి చేయడం గమనార్హం. ఈ పిచ్చి కుక్కను గ్రామస్తులు వెంటాడి చంపారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

## మీట్స్ విద్యార్థుల ప్రతిభ

కురబలకోట, జనవరి 19 ప్రభాతవార్త



కురబలకోట మండలం అంగళ్లు గ్రామంలో మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లోని విద్యార్థులు మెకానికల్ ఇంజనీరింగ్‌లో తక్కువ ఖర్చుతో కూడిన పోర్టబుల్ థర్మో ఎలక్ట్రిక్ రిఫ్రిజిరేషన్ వ్యవస్థను విజయవంతంగా రూపొందించడంలో మీట్స్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అనంత రామన్ ఎల్ మరియు డాక్టర్ డి. అరుణ్ కుమార్ మార్గదర్శకత్వంలో తక్కువ ఖర్చుతో కూడిన పోర్టబుల్ థర్మోఎలెక్ట్రిక్ రిఫ్రిజిరేషన్ వ్యవస్థను విజయవంతంగా రూపొందించి అభివృద్ధి చేశారు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో సమర్థవంతమైన మరియు పర్యావరణ అనుకూల శీతలీకరణ పరిష్కారాల కోసం పెరుగుతున్న డిమాండ్‌ను పరిష్కరించడం ఈ వినూత్న ప్రాజెక్ట్ ను తయారీచేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. తయారుచేసిన విద్యార్థులను మరియు అధ్యాపకులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ భాస్కరన్ తదితరులు అభినందనలు తెలియజేసారు.

## కొత్త హరిజనవాడలో మంచినీటి సమస్య పరిష్కారం

కలికిరి, జనవరి 19, ప్రభాతవార్త:



మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ కొత్త హరిజనవాడలో ఆదివారం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి గిరిలు ఎంపీడీవో భానుమూర్తిరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణుగోపాల్‌రెడ్డి పర్యవేక్షణలో గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించడం జరిగింది. గ్రామంలోని రక్షిత మంచినీటి బోరు, స్టార్టర్ మరమ్మతులకు గురై గ్రామంలో మంచినీటి సమస్య తలెత్తింది. సమస్యను స్థానికులు సర్పంచ్ దృష్టికి తెచ్చారు. రక్షిత మంచినీటి బోరుకు మరమ్మతులు చేసి కొత్త స్టార్టర్ ఏర్పాటు చేయడంతో సమస్య పరిష్కారం అయ్యింది. దీంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## నేడు పశు ఆరోగ్య శిబిరాలు ప్రారంభం

కలికిరి, జనవరి 18, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా పశువైద్యశాఖ, పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో సోమవారం నుంచి 31 వరకు పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు కలికిరి పశువైద్యశాల సహాయ సంచాలకులు వెంకటముని నాయుడు తెలిపారు. ప్రతి పంచాయతీలోనూ 2 గ్రామాల చొప్పున కలికిరి మండల పశువైద్యాధికారి డా.గురునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరాలలో పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అలాగే వివిధ రకాల వ్యాధులకు చికిత్సలు అందించడం జరుగుతుందని ఈ శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సహాయ సంచాలకులు పేర్కొన్నారు.

## ఘనంగా బీసీ సంక్షేమ సంఘం ఆవిర్భావ సభ



జమ్మలమడుగు, జనవరి 19, ప్రభాతవార్త:

బీసీ సంక్షేమ సంఘం ఆవిర్భావ సభ ఆదివారం జమ్మలమడుగు పట్టణంలోని శ్రీచౌడేశ్వరీ కల్యాణ మండపంలో ఘనంగా జరిగింది. అధ్యక్షులు చౌడం జొల్లు కొండయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు కేశవన శంకర్ రావు, జాతతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడిగించల చంద్రమౌళి, రాష్ట్ర బీసీ యువజన సంఘం అధ్యక్షులు కుమ్మరి క్రాంతి కుమార్, వైఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, బీసీ ప్రజా చైతన్య సమాఖ్య అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బొడిగించల చంద్రమౌళి మాట్లాడుతూ దేశ జనాభాలో బీసీలు 60 శాతం మంది ఉన్నారన్నారు. ప్రధాన రాజకీయ పార్టీలలో బీసీలకు రాజకీయ ప్రాధాన్యత శూన్యం అన్నారు. ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించుకొని రాజువయి నీ సామాజిక వర్గాలను కాపాడుకుంటావో లేక ఓటును అమ్ముకొని బానిస అవుతావో నువ్వే తేల్చుకోమన్నారని అంబేద్కర్ మాటలు గుర్తు చేశారు. ఏ కులాలైతే రాజకీయ అధికారాన్ని అందుకోలేక పోతాయో ఆ కులాలకు ఆత్మగౌరవం ఉండదన్నారు. బీసీలు ఎక్కడ అభివృద్ధి చెందారంటే ఓటు విలువను రూ.200 నుంచి రూ.3వేలకు పెంచుకోగలిగారు ఇది మారాలన్నారు. రాష్ట్రంలో బీసీ కుల జనగణన జరగాలి. మేము ఎంతో మూకు అంత. బీసీలకు చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు బిల్లు పార్లమెంటులో పాసయ్యే వరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీ మహిళకు సబ్ కోటా ఇవ్వాలి, ఓబీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. ఓబీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని ప్రధాన డిమాండ్లతో ఉద్యమించాలన్నారు. జమ్మలమడుగు తొలి శాసనసభ్యులు కుండా రామయ్యను ఆదర్శంగా తీసుకొని రాబోయే ఎన్నికల్లో బీసీలు చైతన్యవంతులై పోగొట్టుకున్న జమ్మలమడుగు ఎమ్మెల్యే స్థానాన్ని కైవసం చేసుకోవాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంగాల నాయకులు వేలాది మంది ఓబీసీలు పాల్గొన్నారు.

## బస్సు డీకొని వ్యక్తి మృతి

రామసముద్రం జనవరి 19 ప్రభాతవార్త

రామసముద్రం మండలం నారిగాని పల్లె పంచాయతీ కురప్పల్లె గ్రామానికి చెందిన జి. నారాయణస్వామి ఆదివారం ఓ ప్రయివేట్ బస్ డీకొని మృతి చెందారు. మృతుని కుటుంబసభ్యుల వివరాలమేరకు నారాయణ స్వామి పని నిమిత్తం తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా కర్ణాటక రాష్ట్రం శ్రీనివాసపురం తాలుక లక్ష్మిపురం దగ్గర మదనపల్లి నుండి బెంగళూరుకు వెళుతున్న ప్రయివేట్ బస్ నారాయణస్వామి ని డీ కొనడంతో అతను అక్కడికక్కడే దుర్మరణం చెందారు. కర్ణాటక.పోలీస్ లు మృతదేహానికి శవ పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించి నట్లు బాధిత కుటుంబసభ్యులు తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రి పరిరక్షణకై సామూహిక దీక్షలు



మదనపల్లెక్రైమ్, జనవరి 19 ప్రభాతవార్త.

సర్వజన బోధనాసుపత్రిని ప్రైవేట్ పరం కాకుండా పరిరక్షణ కోసం జరుగుతున్న సామూహిక దీక్షలు జయప్రదం చెయ్యాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం మదనపల్లి సర్వజన బోధన ఆసుపత్రి ప్రభుత్వం ఎదుట నిర్వహించే సామూహిక దీక్షల ప్రచార కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్బంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి గత వందేళ్లగా ఎంతో మంది పేద రోగులకు వైద్య చికిత్సలు అందించి చరిత్రలో నిలిచిపోయిందన్నారు. పీలేరు, తంబళ్లపల్లి, పుంగనూరు నియోజకవర్గ ప్రజలతో పాటు కర్ణాటక ప్రాంత ప్రజలు కూడా ఇక్కడికే వచ్చి వైద్యం చేయించుకుంటారన్నారు. మదనపల్లి ధర్మాసుపత్రిగా పేరుగాంచిన ప్రభుత్వ ఆసుపత్రిని గత ప్రభుత్వం జిల్లా ఆసుపత్రిగా, తర్వాత రోజుల్లో సర్వజన బోధనాసుపత్రిగా అభివృద్ధి చేయడంతో ప్రజలందరూ హర్షించారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ వైద్యశాలకు గ్రహణం పట్టిందని, ఇక్కడున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ, ప్రభుత్వ ఆసుపత్రి ని ప్రైవేట్ పరం చేసేందుకు కూటమి ప్రభుత్వ పెద్దలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. సర్వజన బోధనా ఆసుపత్రి వల్ల మెరుగైన వైద్య సేవలు పొందే అవకాశం వస్తుందని, దూర ప్రాంతాలకు వెళ్లడం, సకాలంలో వైద్యం అందక చనిపోవడం లాంటి బాధల నుండి విముక్తి ఉంటుందని భావించిన ప్రజలపై కూటమి ప్రభుత్వం పిడుగు వేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బోధనా ఆసుపత్రిని కాపాడుకోవడానికి ప్రజలు అందరూ ఐక్యంగా పోరాటం చెయ్యాలని సిపిఎం ప్రారంభం చేసిన ఉద్యమానికి మద్దతివ్వాలని కోరారు. ప్రభుత్వ ఆసుపత్రి రక్షణకై జరుగుతున్న సామూహిక దీక్షలను జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ప్రభాకర్, నాగరాజు, రఘునాథ్, వెంకటరమణ నాయుడు, నారాయణ, నావాజ్, రమణ, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అధికారులచే ఫించన్లు తనిఖీలు



నిమ్మనపల్లె, జనవరి 19 ప్రభాతవార్త :

మండలంలోని దివ్యాంగ ఫించన్లు గత మూడు రోజులుగా అధికారులు తనిఖీ చేస్తుండడంతో దివ్యాంగుల్లో గుబులు పట్టుకొంది. మండలంలోని రాచవేటి వారిపల్లె, రెడ్డివారిపల్లె, బండ్లపైల్లో ఇదివరకు దివ్యాంగుల ఫించన్లలో రూ.15 వేలు అందుకొంటున్న వారి ఫించన్లను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో నాగేశ్వర్‌రెడ్డి, రామరాజు తదితరులు దివ్యాంగుల ఇండ్లకు వెళ్ళి తనిఖీ చేస్తుండగా వారీ వెంట ఎంపిడిఓ పరమేశ్వర్‌రెడ్డి, ఆయా గ్రామ కార్యదర్శులు పాల్గొంటున్నారు. మదనపల్లె రెవెన్యూ డివిజన్‌లో మొదటిస్థానంలో రూ.15వేలు పొందుతున్న వారిసంఖ్య 153 నిమ్మనపల్లె మండలంలో విశేషం. నెలాఖరులోపు మండలంలోని దివ్యాంగులకు పూర్తిగా తనిఖీ నిర్వహించి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు ఎంపిడిఓ తెలిపారు.

## నిమ్మనపల్లెలో నేటినుంచి రీ సర్వే

### మాచిరెడ్డిగారిపల్లె రెవెన్యూ గ్రామంలో ప్రారంభం



నిమ్మనపల్లె, జనవరి 19 ప్రభాతవార్త :

మండలంలోని మాచిరెడ్డిగారిపల్లె రెవెన్యూ గ్రామంలో నేటినుంచి ప్రారంభించనున్న రీసర్వే కార్యక్రమానికి రైతులు సరైన ధృవపత్రాలతో హాజరుకావాలని తహశీల్దార్ ధనంజనేయులు తెలిపారు. ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలను పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని మాచిరెడ్డిగారిపల్లె రెవెన్యూ గ్రామంలో గత వారం రోజులుగా ర్యాలీలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రైతులకు వివరించి నేటినుంచి రీసర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. రీసర్వేలో 16మంది సర్వేయర్లు నాలుగు బృందాలుగా ఏర్పడి గ్రామంలోని భూములను సర్వే చేయనున్నట్లు తెలిపారు. రైతుల భూములకు సంబంధించిన రికార్డులతో రెండు ఫోటోలు, ఫోన్‌నెంబర్లతో సహ అధికారులకు అందజేయాలన్నారు.

## వేమన విశ్వ కవి,కవితా ఖడ్గ తిక్కన

వేంపల్లి, జనవరి 19, ప్రభాతవార్త :

వేమన మహా కవి, మహా యోగి, గొప్ప సంఘ సంస్కర్త అని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి శ్లాఘించారు. మహా కవి వేమన 374 వ జయంతిని కాంగ్రెస్ నాయకులు ఆదివారం వేంపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ వేమన విశ్వ కవి అన్నారు. ఆయన పద్యాలు సార్వజనీనం, సార్వకాలీనం, సార్వప్రాంతీయం అని కొనియాడారు. సమాజంలోని మూఢాచారాలు, అరాచకాలను, అకృత్యాలను, అన్యాయాలను, డాబు దర్పాలను తన కవితా ఖడ్గంతో చీల్చి చెండాడిన కవితా ఖడ్గ తిక్కన అన్నారు. వేమన అచ్చమైన తెలుగు సహజ చాటు కవి అని తెలిపారు. వేమన పద్యాలు ఒక్కొక్కటి ఒక బ్రహ్మాస్త్రం అన్నారు. అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో మత, కుల రాజకీయాలు విజృంభిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో వేమన పద్యాలు, సూక్తులు, ప్రబోధాలు సమాజానికి ఎంతో అవసరమని తులసిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, అమర్, రాజు, ఐచర్ రమణ, ఉత్తన్న, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన ర్యాలీ



ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 19 ప్రభాతవార్త

జాతీయ కృష్ఠ వ్యాధి నిర్ములనా కార్యాక్రమంలో బాగంగా కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించే కార్యక్రమం ఈ నెల ఇరవై నుండి ఫిబ్రవరి రెండో తేదీ వరకు జరుగు సందర్బంగా ఆదివారం పట్టణంలోని వైఎంఆర్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నల్లబల్లి హిమబిందు ఆధ్వర్యంలో ఆశా, ఆరోగ్య కార్యకర్తల కు శిక్షణ ఇచ్చారు. ప్రతి కుటుంబాన్ని సందర్శించి చర్మంపై స్పర్శ లేని మచ్చలు పొడలు ఉంటే వారిని, చర్మం పై పాలి పోయిన లేక రాగి రంగులో పొడలు మచ్చలు ఉన్న వారిని గుర్తించాలని వైద్యాధికారి పేర్కొన్నారు. ఆశా ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వేకు వచ్చినప్పుడు ప్రజలు అనుమానిత లక్షణాలు ఉంటే చూపించుకోవాలని యండిటీ మందులతో కుష్ఠు వ్యాధి నయం అవుతుందని, అందరూ కుష్ఠు వ్యాధి రహిత సమాజం కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. సర్వే కు కావలసిన మెటీరియల్‌ను ఆశా కార్యకర్తలకు అందించారు. అనంతరం పురవీదుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఓ ఎంవి సుబ్బారెడ్డి, పార్మాసిస్ట్ దినేష్, స్టాఫ్ నర్సెస్ విజయశాంతి, రాజకుమారి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 45వ ఉచిత వైద్య శిబిరం

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 19 ప్రభాతవార్త :



ప్రతి నెల మూడవ ఆదివారం పట్టణంలో ఉన్న లక్ష్య కార్డియాక్, కంటి ఆసుపత్రి నందు పేద ప్రజల కోసం ఉచిత కంటి, గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహిస్తామని డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి, డాక్టర్ హరిత తెలిపారు. ఆదివారం 45వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి 53 మంది రోగులను ఉచితంగా పరీక్షించి, వీరిలో 24 మందికి ఉచితంగా ఇసిజి మరియు 9 మందికి ఉచితంగా గుండె స్కానింగ్ చేసి రోగులకు తగు చికిత్స, సూచనలు ఇచ్చారు. డాక్టర్ హరిత 32 మంది రోగులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, వారికి తగు చికిత్స, సూచనలు అందించారు.

## మానవత సంస్థ ఉచిత వైద్య శిబిరం విజవంతం

సుండుపల్లి, జనవరి19,ప్రభాతవార్త:



మానవతా సంస్థ ఆధ్వర్యంలో తిరుపతి వినూత్న ప్రసాద్ న్యూరో అండ్ స్పైన్ సెంటర్ సహకారంతో మండల ప్రాథమిక పాఠశాల నందు ఆదివారం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 150 మంది పైన రోగులు రావడం జరిగింది అవసరమైన మందులను ఉచితంగా అందజేయడం జరిగింది ఈ వైద్య శిబిరంలో కడప నుంచి విచ్చేసిన సీనియర్ దంత వైద్య నిపుణులు ఆర్ శ్రీధర్‌రెడ్డితో పాటు తిరుపతి వినూత్న న్యూరో అండ్ స్పైన్ సెంటర్ వైద్యులు వినూత్న ప్రసాద్ రెడ్డి, డాక్టర్ ప్రసాద్ రెడ్డి, రాయవరం మెడికల్ ఆఫీసర్ శ్వేతాతో పాటు మానవతా సంస్థ చైర్మన్ మిన్నంరెడ్డి. గంగిరెడ్డి ప్రెసిడెంట్ మహబూబ్ బాషా సెక్రటరీ హరికుమార్ డైరెక్టర్లు రవీంద్రనాథ్ రెడ్డి, నాగేశ్వరరావు, కృష్ణంరాజు, శ్రీధర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, నరసింహ, సుబ్రహ్మణ్యం, అమృనాయక్, శంకర్‌నాయక్, సూరి మానవతా సభ్యులందరూ పాల్గొన్నారు.

## ఏక సభ్య కమిటీకి తరలిరండి



తంబళ్లపల్లె జనవరి 19 ప్రభాతవార్త ః

ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిటీ ఈనెల 21వ తేదీన అన్నమయ్య జిల్లాకు రానున్నదని ప్రతి ఇంటి నుండి మాదిగ సోదరులు ఎస్సీ వర్గీకరణ సాధన కోసం తరలి రావాలని ఎమ్మార్పీఎస్ తంబళ్లపల్లి ఇంచార్జ్ వేటా మల్లికార్జున పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన గోపి దిన్నె, ఆర్ ఎన్ తాండ, కొటాల, జుంజురపెంట పంచాయతీలలోని దళితవాడలలో పర్యటించి దశాబ్దాలుగా మాదిగలు రిజర్వేషన్లకు దూరంగా అన్ని రకాలుగా అణచివేయబడ్డారని ఇప్పటికైనా వర్గీకరణ ద్వారా మన హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణ ప్రాధాన్యతను, మన భావితరాల కోసం ఏక సభ్య కమిటీ ముందు తమ పడిన సమస్యల గోడు చెప్పుకుందామని మాదిగ సోదరులకు హితబోధ చేశాడు. ఆయన వెంట జగదీష్, శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు పాల్గొన్నారు.

## రెండవ అంతస్తులు నిర్మాణానికి 50 లక్షల విరాళం

కలకడ జనవరి 19 ప్రభాతవార్త ః



కళ్యాణ మండపం నిర్మిస్తున్న తరుణంలో రెండవ అంతస్తు నిర్మాణానికి కావలసిన 50 లక్షల సొమ్మును విరాళంగా ఒక దాత గుడికి అందజేశారు. మండలంలోని దేవళం పేటలో వెలిసిన శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి ఆలయానికి అనుసంధానంగా కళ్యాణమండపం ఏర్పాటు చేస్తున్నారు. అయితే ఈ క్రమంలో కళ్యాణ మండపం రెండవ అంతస్తు పూర్తిస్థాయిలో నిర్మాణానికి అయ్యే ఖర్చు మొత్తం అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం ఎస్ సోమవారం పంచాయతీ ఎస్ సోమవారం నకు చెందిన రాళ్లపల్లి సురేంద్ర సుమారు 50 లక్షల నిధులను రక్షించి కళ్యాణ మండపం రెండవ అంతస్తు కు అయ్యే ఖర్చు మొత్తం భరిస్తున్నట్లు శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు మల్లికార్జున నాయుడు మాధవయ్య నాయుడులు తెలిపారు కళ్యాణ మండపం నిర్మాణానికి ఉదార స్వభావముతో ముందుకు వచ్చి సుమారు 50 లక్షల రూపాయలను విరాళంగా ఇచ్చి తన దాతృత్వం చాటుకున్నారన్నారు.

## గొప్ప సంఘసంస్కర్త వేమన

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 19, ప్రభాతవార్త :



వేమన ప్రజాకవి, గొప్ప సంఘసంస్కర్త అని వైఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల నాన్ టీచింగ్ యూనియన్ నాయకులు కొనియాడారు. ఆదివారం యోగి వేమన జయంతి సందర్భంగా స్థానిక కొర్రపాడు రోడ్డులోని స్థానిక వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్‌లో కళాశాల నాన్ టీచింగ్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి సందర్భంగా కాలేజీలోని క్రీడాకారులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పద్యాలతో ప్రజలను జాగృతం చేసిన మహనీయుడు వేమన అన్నారు. విశ్వదాభిరామ వినురవేమ అనే మకుటంతో వేమన రాసిన పద్యాలు తెలుగు వారికి సుపరిచితాలన్నారు. సి.పి.బ్రౌన్ ద్వారా వేమన పద్యాలు 1839లో పుస్తకం రూపంలో తొలిసారిగా వెలుగులోకి వచ్చాయని, పండితులకే కాక పామరులకు కూడా అర్థమయ్యే భాషలో పద్యాలు చెప్పి, ప్రజల్ని మెప్పించాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పోతిరెడ్డి ప్రకాష్ రెడ్డి, ఆలూరు రాజశేఖర్, పూజల రామదాస, పోలక దనసుదన్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, నాగేశ్వరులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకుకూరల సాగులో మేటి మహిళా రైతు




మైదుకూరు, జనవరి 19 ప్రభాతవార్త

ఆకుకూరల సాగులో మేటి మహిళా రైతు పూల. లక్ష్మీదేవి ఆదిరెడ్డి పల్లె, ప్రకృతి వ్యవసాయంపై అ త్యంత ఇష్టంతో తన భర్త, సుభాష్ చంద్రబోస్‌తో కలిసి ఆకుకూరలు, కాయగూరలు ఎటువంటి రసా యనిక ఎరువులు, క్రిమి సంహారక మందులను వా డకుండా నాణ్యమైన, స్వచ్ఛమైన గుణాలతో పం డిస్తూ అధిక ఆదాయాన్ని పొందుతున్నారు పూల. లక్ష్మీదేవి,

పూల లక్ష్మీదేవి భర్త చంద్ర బోస్‌కు ఆరు ఎక రాల పొలం ఉంది. అందులో ముఖ్యంగా పసుపు, ఆకుకూరలు, బొప్పాయి సాగు చేస్తున్నారు. అన్ని పంటల్లో కూడా వీరు కేవలం పకృతి వ్యవసాయ పద్ధతులను మాత్రమే అవలంబిస్తున్నారు దిగుబడు ల్లో హెచ్చుతగ్గులు వస్తున్న ఎలాంటి పరిస్థితుల్లో కూడా రసాయనాలను వాడటం జరగలేదు. కేవలం స్వచ్ఛమైన, నాణ్యమైన, రసాయన రహితమైన కా యగూరలు, ఆకుకూరలు, పండ్లు, పసుపు అందిం చాలనే ఉద్దేశంతో వీరు పకృతి వ్యవసాయ పద్ధతు లను పాటిస్తూ మంచి దిగుబడులు సాధించి అధిక ఆదాయాన్ని పొందుతున్నారు. పకృతి వ్యవసాయ ఉత్పత్తులకు అధిక రేటు ఉన్నప్పటికీ ఆరోగ్య రీత్యా వాటికి ఎక్కువ డిమాండ్ మార్కెట్లో ఉంది.

పంటలు వేసుకోక మునుపే మొదటిగా వేప పిం డి, ఘన జీవామృతం మరియు ఇతర వృక్ష సంప దమైన నూనె చెక్కలను భూమిలో వేసుకుని దుక్కి దున్నిన తరువాత తనకు కావాల్సిన రీతిలో భూమి ని తయారు చేసుకొని మొక్కలకు ఎలాంటి చీడపీడ లు,రాకుండా నీ మాస్త్రం, అగ్నస్త్రం, దశపర్ణికా కషాయం, వేప నూనె, కానుగ నూనె, కోడిగుడ్డు కషాయం, పుల్లటి మజ్జిగ, ఇంగువ ద్రావణం, పిచ్చి కారి చేశారు.

పంటలకు పోషణ విలువలను అందించేందుకుగా ను జీవామృతం, ఘనజీవామృతం, పశువుల ఎరు వు, ఆముదం చెక్క, కానుగ చెక్కలను విరివిగా ఉపయోగించారు. తద్వారా మేలైన పంట దిగుబ డిని సూర్య మండలం ఏటీఎం మోడల్ ద్వారా పొందుతూ, ప్రతినిత్యం ఆదాయాన్ని పొందుతూ, వ్యవసాయ ఖర్చులను, ఇంటి ఖర్చులకు ఎటువంటి ఇబ్బంది పడకుండా తన భర్తకు అన్ని విధాల సహా యపడుతుంది వారి కుటుంబ పూల లక్ష్మీదేవి, తన ఆకుకూరలు, కాయగూరల ద్వారా అధిక దిగు బడిని సాధించి ప్రతినెల సుమారు 25 వేల నుండి 30 వేల వరకు ఆదాయాన్ని పొందుతున్నారు.

**తమ వంతు సాయాన్ని అందించిన కెవికె శాస్త్రవేత్తలు**

లక్ష్మీదేవి భర్త చంద్ర బోస్ పకృతి సేద్యానికి వనిపెంట, కృషి విజ్ఞాన కేంద్రం తన వంతు



సాయాన్ని అందించింది ము ఖ్యంగా ఆకుకూరలు, కాయగూ రల సాగు విషయంలో ఎలాం టి జాగ్రత్తలు తీసుకోవాలి, మరియు మేలైన విత్తనాలను (కిచెన్ గార్డెన్స్ కిట్స్) సరియైన సమయంలో అందించడం, తర చుగా వారి పొలాలను సందర్శించి తగు సూచ నలను, సలహాలను ఇవ్వడం లో కెవికె అధిపతి మరియు సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ యం.బాల కృష్ణ, డాక్టర్ ఎన్ శ్రీవిద్యా రాణి, డాక్టర్ బి ఎన్ కాంతి శ్రీ, మరియు డాక్టర్ ఎస్ ఫిరోజ్ హుస్సేన్, లు ప్రత్యేక శ్రద్ధ వహించారు.

పకృతి వ్యవసాయంలో తయారు చేసుకొనే వివిధ ద్రావణాల తయారీపై శిక్షణ మరియు అవగా హన సదస్సుల ద్వారా వారికి మంచి తర్ఫీదు చేయడంతో పాటు ద్రావణాల తయారీకి కావలసిన ప్లాస్టిక్ డ్రమ్ములు మరియు బయో ఫెర్టిలైజర్స్ అందించారు. కెవికె శాస్త్రవేత్తలు వారికి చేసిన సహా య సహకారాలకు సదురు లక్ష్మీదేవి ఆమె భర్త చంద్ర బోస్ తమ వంతు కృతజ్ఞతలు తెలియ జేశారు.

# శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు



గాలివీడు, జనవరి 19(ప్రభాతవార్త):

నియోజకవర్గ వ్యాప్తంగా శాశ్వత మంచినీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆది వారం మండలంలోని గుండ్లచెరువు పంచాయతీ పసుపులవాండ్లపల్లెలో పర్య టించారు. మంచినీరు, భూసమస్యల గురించి పలువురు టీడీపీ నాయకులు మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొ న్ని సంవత్సరాలుగా రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు తీవ్ర మం చినీటి సమస్యను ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను పరిష్కరించడానికి చాలా గ్రామాల్లో ఇప్పటికే మంచినీటి బోర్లు వేయించామన్నారు. కానీ ఇంకా చాలా గ్రామాల్లో మంచినీటి సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. కావున మంచి నీటి సమస్య శాశ్వత పరిష్కారం కొరకు వెలిగల్లు జలాశయం నుంచి గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం, సంబేపల్లి, చిన్నమండెం, రాయచోటి రూరల్ మం డలాలలోని 700 పైబడి పల్లెలకు రూ.240 కోట్లతో తగిన ప్రతిపాదనలు పం పామని, రూ.270 కోట్లతో ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణాలకు కూడా ప్రతిపా దనలు పంపామన్నారు. త్వరలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాయచో టి నియోజకవర్గంలో పర్యటించనున్నారని అపుడు ఈ ప్రతిపాదనలకు ముఖ్య మంత్రి దగ్గర ఆమోదం పొందేటట్లు చేయడానికి కృషి చేస్తానన్నారు. గత వైసీ పీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రజలు అనేక భూసమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎ దుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కువగా భూసమస్యలు ఉన్నాయని వీటిని పరిష్కరించడానికి రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలి పారు. మండల స్థాయిలో భూసమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సు లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి, మాజీ సర్పంచులు భద్రప్పనాయుడు, మహమ్మద్‌రియాజ్, శ్రీనివాసరాజు, మహమ్మద్‌రఫీ, మాజీ వక్ఫ్ బోర్డు మెంబర్ మహబూబ్‌బాషా, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, టీడీపీ నాయకులు వెంకటశివారెడ్డి, మిట్టపల్లి వెంకటరమణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మిట్టేనాయక్, సాయికుమార్, నాగేశ్వరరావు, ఉదయ్‌కుమార్, నాగేశ్వర, ఫీల్డ్ అసిస్టెంట్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ చేయాలి



బ్రహ్మం గారి మఠం జనవరి 19 ప్రభాతవార్త

రాష్ట్ర రాజధాని అమరావతిని ఫ్రీ జోన్ చేసి రాజధాని ప్రాంతంలో చేపట్టే ఉద్యోగాలలో అన్ని ప్రాంతాల వారికి సమాన అవకాశాలు కల్పించాలని అఖిల భారత యువజన సమాఖ్య ( ఏఐవైఎఫ్ )మాజీ జిల్లా నాయకులు ప్రభాకర్ కోరారు ఆదివారం బి.మఠం మండలంలో AIYF మండల కమిటీ సమావేశం నిర్వహి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా 15వ మహాసభలు ఈనెల 25, 26 తేదీలలో బద్వేల్ పట్టణంలో నిర్వహిస్తున్నామని 25న జరిగే బహిరంగ సభకు యువత తరలిరావాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వెంటనే వాటి భర్తీ కోసం జాబ్ క్యాలెం డర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా ఇవ్వకపోవడంతో ప్రభుత్వం కుప్ప కూలిపోయిందని గుర్తు చేశారు. తిన్రీ నాయకులు రాజు, సుజన్ కుమార్, ఓబులేసు, లోకేసు, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం అభివృద్ధికి సహకరించండి



సిద్దవటం, జనవరి 19, ప్రభాతవార్త:

సిద్దవటం మండలంలోని ఉప్పరపల్లె గ్రామ శివార్లలోని ఎస్సీ కాలనీలో ని ర్మించిన రామాలయం అభివృద్ధికి దాతలు సహకరించాలని ఎస్సీ కాలనీ వాసు లు కోరుతున్నారు. ఈ సందర్భంగా ఆదివారం జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య రామాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం రాజంపేట జనసేన పార్టీ ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ సహకారంతో ఆలయ ప్రహరీ గోడ ఫౌండే షన్‌కు 20 ట్రాక్టర్ల రాళ్లు తోలడం జరిగిందన్నారు. ఆలయ అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. దాతలు ముందుకు వచ్చి రామాలయ అభివృ ద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

## అమిత్ షాను కలిసిన రమేష్ నాయుడు

రాజంపేట అర్బన్, జనవరి 19 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పర్యటనకు విచ్చేసిన హోమ్‌శాఖ మంత్రి అమిత్‌షాని బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు ఆదివారం కలిశారు. ఈ సం దర్భంగా నాగోతు రమేష్ నాయుడు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్, ఎన్ డి ఆర్ ఎఫ్ అమరావతి కోసం ఇచ్చినందుకు హోం మంత్రికి ధన్యవాదాలు తెలపడం అందుకు సంతోషం కలిగించడమే కాకుండా, హోమ్ మంత్రి స్థాయి వ్యక్తి నా లాంటి సామాన్యుడితో, వివరాలు అడిగి మరి ప్రేమతో మాట్లాడడం గొప్పవి షయం అన్నారు,

## రుణాలు వచ్చేలా కృషి చేస్తాం

బద్వేల్ అర్బన్ జనవరి 19 ప్రభాతవార్త :

జిల్లాస్థాయిలో వెనుకబడిన ఆర్యవైశ్యులకు వారి స్వయం ఉపాధి కొరకు ప్రత్యేక కార్పొరేషన్ రుణాలు వచ్చేలా తమ వంతు కృషి చేస్తామని ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య అ న్నారు, ఆదివారం అనకాపల్లిలో జరిగిన ఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డూండి రాకేష్, స్టేట్ కార్పొ రేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్యని పలువురు సంఘం సభ్యులు సాద రంగా ఆహ్వానం పలికి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు, మంజూరైన రుణాలను కడప జిల్లాల ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి వచ్చేలా కృషి చేస్తామని వారు తెలిపారు, కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథ కాలు ప్రజల ముంగిటికే రావడం ఖాయమని వారు తెలిపారు.



## సిద్దవటం కోటలో పర్యాటకుల సందడి



సిద్దవటం, జనవరి 19, ప్రభాతవార్త:

పురావస్తు శాఖ పరిధిలో ఉన్న కోటను పర్యాటకులు పురాతనమైన కట్టడాలు శిల్పాలు తిలకించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలోని పురావస్తు శాఖ పరిధిలో ఉన్న కోటలో ఆదివారం పర్యాటకుల తాకిడి సందడి కనిపించింది. కడప, చెన్నూరు కమలాపురం, రాజంపేట తదితర మండలాల పర్యాటకులు కోటలో ఉన్న పార్కు, కామాక్షి ఆలయం, రాణి స్నాన వాటిక, రాణి మహల్, బిస్మిల్లా షావలీ దర్గా, మండపాలు, పురాతన శిల్పాలు సంద ర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యాటకులకు అందుబా టులోకి తెచ్చే విధంగా మెరుగైన వసతులు కల్పించాలన్నారు.



### పునరావాసా గ్రామాల్లో

## మౌలిక సదుపాయాలకు కృషి

టీడీపీ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రాజు



రాజంపేట అర్బన్, జనవరి 19, ప్రభాతవార్త:

అన్నమయ్య ప్రాజెక్టు వరద నీటితో అతలాకుతలం అయిన గ్రామాల్లో పున రావాసంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తన వంతు చిత్తశు ద్ధితో కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్ రాజు పేర్కొన్నారు. ఆదివారం పునరావాసా ప్రాంతమైన పులపత్తూరులో 7ల క్షల వ్యయంతో చేపట్టిన సిమెంట్ రోడ్డు పనులకు ఆయన శంఖుస్థాపన చేశా రు. అన్నమయ్య ప్రాజెక్టు ఎర్త్ డ్యాం వరదల్లో కొట్టుకుపోవడంతో పులపత్తూరు గ్రామం రూపురేఖలు లేకుండా పోయింది. దీంతో ఇప్పటివరకు గ్రామంలో రోడ్ల నిర్మాణమే జరగలేదని చెప్పడంతో జగన్‌మోహన్ రాజు 7లక్షల రూపా యలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. ఈ మేరకు పనులను చేపట్టేందుకు భూమిపూజ చేశారు. జగన్‌రాజు పర్యటనకు గ్రామస్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. త్వరలోనే రోడ్లతో పాటు నీటి సౌకర్యం కూడ కల్పిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు జగన్‌మోహన్ రాజుకు పునరావాసా ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రి య కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్‌రాజు, టీడీపీ మండల గ్రామీణ అధ్య క్షుడు గన్నే సుబ్బనర్సయ్య నాయుడు, పట్టణాధ్యక్షుడు డీఆర్‌ఎల్ మణి, మా జీ అధ్యక్షులు సుబ్రమణ్యం నాయుడు, స్థానిక టీడీపీ నేతలు మల్లికార్జున రా జు, శివకుమార్ రాజు, దివాకర్ రాజు, వెంకటరాజు, సుబ్రమణ్యం రాజు, సు బ్బారెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ రమణ తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప ఆలయంలో

## ఘనంగా ఉత్తర నక్షత్ర పూజలు

రాజంపేట అర్బన్, జనవరి 19, ప్రభాతవార్త:



హరిహరస్తుతుడు అయ్యప్ప స్వామి జన్మనక్షత్ర మైన ఉత్తర నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆదివా రం రాజంపేట పట్టణంలోని జాతీయ రహదారిలో మణికంఠ నగర్‌లో వెలసిన అయ్యప్ప ఆలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అయ్యప్ప మూ ల విరాట్‌కు తెల్లవారుజామునే ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృతాభిషేకాలను చేశారు. అనంతరం గర్భగుడి చుట్టూ అయ్యప్పకు పల్లకి సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి కొండా సత్యనారాయణ, ఆలయ ధర్మ కర్తల మండలి ఛైర్మెన్ పాలప్రకాష్, డైరెక్టర్ దాము ఆచారి, పురోహితుడు రా ఘవేంద్ర శర్మ, వెంకటసుబ్బయ్య, గురుస్వాములు వెంకటసుబ్బయ్య, రమేష్, పులికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 22నుంచి ఉరుసు ఉత్సవాలు

దువ్వూరు, జనవరి 19, ప్రభాతవార్త:



దువ్వూరుకు సమీపంలోని పాత దువ్వూరులో వెలిసి ఉన్న శ్రీ హజరత్ సయ్యద్ ముక్కేషా వల్లి ఖాదర్ ఉరఫ్ ముక్తేషా వల్లి ఉరుసు ఉత్స వాలు ఈ నెల 22 నుంచి 24 వరకు నిర్వహిస్తున్నట్లు దర్గా మకిటి సభ్యులు తెలిపారు. 22వ తేది బుధ వారం గంధం, 23న ఉరుసు, 24న సహలి ఫాతిమా అనే కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ ఉరుసు ఉత్సవాలు 558వ ఉరుసు ఉత్సవాలుగా నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. ఈ దర్గా యందు ఫాతెహాలు జరపడం వలన ఆరో గ్యంగా ఉంటారని భావిస్తారు. బుధవారం దువ్వూరులోని షేక్ పూల జబ్బార్ ఇంటి నుండి మేళ తాళాలతో పూల చాదిని, గంధం ఊరేగింపుగా ఉంటుంద న్నారు. అలాగే గురువారం గొప్ప ఖవాలి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొ న్నారు. ఈ ఉత్సవాలలో మండల ప్రజలు పాల్గొనాలని కోరారు.

## అమిత్ షా రాజీనామా చేయాలి



కొండాపురం జనవరి 19, ప్రభాతవార్త :

కేంద్ర హోంమంత్రి అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని సిపిఐ, ఏఐటీయూసీ, రైతు సంఘమ్,మండల నాయకులు యం. మనోహర్ బాబు, పి. వెంకటరమణ, టి. సుబ్బారావు, యం, జయంతులు డిమాండ్ చేశారు. ఆదివారం కొండాపురంలో 20 మందితో కలసి వారు మాట్లాడుతూ మొన్న టికి మొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాజ్యసభలో రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను అవమానకరమైన, అప్రతిష్ట కరమైన వ్యాఖ్యలు చేసినందుకు బేషరుతుగా క్షమాపణ చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే అయన దిష్టి బొమ్మను తగలపెట్టడానికి తీసుకుని నూతన బైపాస్‌కు వెళుతుంటే కొండా పురం పోలీసులు అరెస్ట్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాతను అవమానకరం గా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమితాషా వెంటనే క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని, లేకుంటే ఇటువంటి అరెస్ట్‌లు వామపక్ష నా యకుల ధర్నాలను ఆపలేరు అని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతిభ పురస్కార అవార్డు అందుకున్న రాజ్యలక్ష్మి

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 19 ప్రభాతవార్త :

దక్షిణాది ప్రైవేట్ అధ్యాపక మరియు ఉపాధ్యాయ సమితి విజయవాడ వారి ఆధ్వర్యంలో సావిత్రి బాయ్ పూలే జయంతి సందర్భంగా ప్రొద్దుటూరు లోని సిద్దార్థ హైస్కూల్ డైరెక్టర్ పోతిరెడ్డి రాజ్యలక్ష్మికి ఆత్మీయ ప్రతిభ పురస్కార అవార్డును అందించారు. ఈ సందర్భంగా ఆమెకు జనసేన నాయకులు మా దాసు మురళి,విజ్ఞాన్ బాలికల జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ సుదర్శన్ రెడ్డి శుభాభినందనలు తెలిపారు.




## ప్రజల్లో భక్తిభావం పెంపొందాలి



గాలివీడు, జనవరి 19(ప్రభాతవార్త):

సనాతన హిందూ సాంప్రదాయాల ఆచార వ్యవహారాల మేరకు ప్రజల్లో భక్తి భావం పెంపొందాలని రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బోరెడ్డిగారిపల్లె పంచాయతీ గొందిప ల్లిలో వెలసిన శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయ వార్షికోత్సవ కార్యక్రమానికి హా జరై గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ వ్యవస్థాపకులు జన్నె ప్ర భాకర్‌నాయుడు, రమణమ్మ దంపతులు లక్ష్మీప్రసాద్‌రెడ్డికి పూర్ణకుంభంతో స్వా గతం పలికి ఘనంగా సత్కరించారు. ఆలయానికి విద్యుత్ రోడ్డు సౌకర్యాన్ని కల్పించాలని గ్రామస్తులు లక్ష్మీప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్ర మంలో మాజీ వాటర్‌షెడ్ ఛైర్మన్ రెడ్డిప్రసాద్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మహమ్మ ద్‌రఫీ, యువగళం సభ్యులు సాయిప్రసాద్‌రెడ్డి, టీడీపీ నాయకులు నాగేశ్వరరా వు, భాస్కర్‌నాయుడు, శివప్రసాద్‌నాయుడు, బొబ్బిలి నాయుడు, శివశంకర్, బాలాజీ, అశోక్, పద్మనాభయ్య, రెడ్డిశేఖర్‌నాయుడు, వెంకటరమణానాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు



పులివెందుల రూరల్, జనవరి 19, ప్రభాతవార్త :

వారాంతపు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా పులివెందుల లోని శిల్పా రామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎం తగానో ఆకట్టుకున్నాయి. కోలా ప్రసాద్ సహకారంతో కడపకు చెందిన కిషోర్ డ్యాన్స్ అకాడమీ చిన్నారులచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్ష కులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. వస్తావ జానకి వస్తావ జానకి అంటూ సాగే పాటతో మొదలై రా మచ్చ మచ్చ రా, రాధిక రాధిక రాధిక రాధిక, రా ఓ కత్తి పట్టి రా రొమ్మెత్తి పెట్టి రా దండెత్తి కొట్ట రారా, ఆయుధ పూజ,... తదితెర పాటలకు కళాకారులు నృత్యం చేసి ఆకట్టుకున్నారు. ప్రేక్షకుల చిన్నా రులను కరతాళ ధ్వనులతో ప్రోత్సహించి అభినందించారు. కార్యక్రమం ఏ ర్పాట్లను శిల్పారామం ఏఓ సుధాకర్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో నృత్య శిక్షకుడు కిషోర్, ఫీల్డ్ సూపర్వైజర్ ఇస్మాయిల్, సుబ్బా రావు పరిపాలనా అధి కారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీలో

## మౌలిక వసతులు పూర్తి చెయ్యాలి

ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి



పులివెందుల, జనవరి 19, ప్రభాతవార్త :

సింహాద్రిపురం మండలంలోని కాంబల్లెలో నిర్మించిన ఎన్టీఆర్ హౌసింగ్ కా లనీలో మౌలిక వసతులకు సంబంధించి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎ మ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆదివారం కాం బల్లెలో హౌసింగ్ పీడీ రాజారత్నంతో కలిసి ఇళ్లను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 2016 17 సంవత్సరంలో ఎన్టీఆర్ హౌసింగ్ కా లనీ పేరుతో 42 ఇళ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. అయితే అప్ప ట్లో ఇంటి నిర్మాణాలు చాలావరకు పూర్తి కావడంతోపాటు, సిసి రోడ్డు సైతం వేశారన్నారు. అనంతరం వచ్చిన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఈ ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ పట్ల నిర్లక్ష్యం కారణంగా నేటికీ లబ్ధిదారులకు వినియోగించుకునే అవ కాశం లేకుండా పోయిందన్నారు. కాలనీలో డ్రైనేజీ, త్రాగునీటి సంబంధించి పనులను పూర్తిచేయాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ నియోజవర్గంలోనే ఓ మోడల్ హౌసింగ్ కాలనీగా తీర్చిదిద్దడా నికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలోనే ఈ ఇల్లు ప్రారంభోత్స వానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌ సింగ్ డిఇ రమణారెడ్డి, ఏఈ వాసుదేవ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## నేడు నాగభూషణం కళ్యాణ మండపంలో సాయి హారతుల మహోత్సవం

బద్వేలు అర్బన్, జనవరి 19 , ప్రభాత వార్త

పట్టణంలోని రాచపూడి నాగభూషణం కళ్యాణ మండపంలో సోమవారం సా యంత్రం 5 గంటలకు సాయి టీవీ ఆధ్వర్యంలో సాయి హారతుల ఉత్సవం నిర్వహించనున్నట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ ఆదివారం ఒక ప్రకట నలో తెలిపారు. 1912 వ సంవత్సరం జనవరి 20 తేదీన సాయిబాబాకు తొలి హారతి ఇచ్చిన సుదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించ ను న్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సాయంత్రం 5 గంటలకి సంగీత సత్సం గం, 6.30 గంటలకు హారతుల వైభవం, 8 గంటలకు సేజ్ హారతి అనం తరం ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనునట్లు తెలిపారు. వివరాలకు 9440261908, 9391915408, 8106882724 నెంబర్లను సంప్రదించా లన్నారు

## బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

చాపాడు, జనవరి 19, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చిన్నగురువలూరు గ్రామానికి చెందిన నలుగురు రోడ్డు ప్రమాద బాధితులను ఆదివారం నాడు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పరామర్శించారు. ఇటీవల చిన్నగురువలూరుకు చెందిన యువకులు ఎర్రమాచు రాజేష్ రెడ్డి, కె.శివానంద రెడ్డి, పి.శ్రీధర్ రెడ్డి, సురేష్‌కుమార్ రెడ్డిలు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వారి ఇంటి వద్ద కు వెళ్లి పరామర్శించారు. వీరి ఆరోగ్య పరిస్థితిపై తల్లిదండ్రులను అడిగి తెలు సుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్ష్మయ్య, వివేకానంద స్కూల్ కరస్పాండెంట్ నాగేశ్వర రెడ్డి, అల్లాడుపల్లె సర్పంచ్ కిషోర్ రెడ్డితో పా టు స్థానిక నాయకులు ఎల్లారెడ్డి, శివారెడ్డి, రాజారెడ్డి, చంద్ర ఓబుళరెడ్డి, వెం కటసుబ్బారెడ్డి, శివశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

